# బతుకమ్మ

10 డిసెంబర్ 2023


## లోపలి కమ్మల్లో..

### కవర్ స్టోరీ




క్యాన్సర్‌కు.. ఒక ఆన్సర్! 8

రాకెట్ తయార్! 5

నయా మాల్.. 7

కథ.. 16

జాయ సేనాపతి.. 22

కార్వాన్ కబుర్లు 13




# పాటవంటి పద్యాలు

■ఆత్మీయ వాక్యం



పాటలా పాడుకోదగిన పద్యాలే ప్రజల నాలుకలపై ఆడుతూ వస్తున్నాయి. నాలిక తిరగని పద్యాలు, అర్థం తెలియని పద్యాలు ప్రజల్లో వ్యాప్తి చెందలేవు. పత్రికా భాషలో, వ్యావహారిక భాషలో, రోజూ మాట్లాడుకునే భాషలో రాస్తే.. నేడు కూడా పద్యాల్ని ఆస్వాదించే వాళ్లు ఉన్నారు. హిందీ, ఇంగ్లీషులో ఉన్న పద్యాల ఛందస్సుతో తెలుగు పద్యాలను నవీకరిస్తే ఇంకా ఎంతో సులువుగా పద్యం తిరిగి ప్రజల నాలుకలపై నాట్యమాడుతుంది. భక్త జయదేవ్, నామ్‌దేవ్, కబీరు, గురు రవిదాస్, పోతులూరి వీరబ్రహ్మం రచనలు మొదలు తిరుపతి వెంకట కవుల పాండవోద్యోగ విజయాలు, జాషువా సత్యహరిశ్చంద్ర కాటిసీను పద్యాలు, కరుణ శ్రీ పుష్ప విలాపం పద్యాలు, ఇరివెంటి కృష్ణమూర్తి సరస్వతీ సాక్షాత్కారం, అనుమాండ్ల భూమయ్య వేయి నదుల వెలుగు పద్యాలు, వేమన, సుమతీ శతక పద్యాలు ఛందస్సు కోసం రాసినట్టు కాకుండా పాటలా పాడుకోవడానికి అనువుగా ఉన్నాయి. కాబట్టే ప్రజల్లో ఇంత ప్రాచుర్యం పొందాయి. తొలినాటి గణతెగల సమాజం నుంచీ పాట అనేది ఆటపాటల్లో భాగంగా కొనసాగుతూ వచ్చింది. స్థిర వ్యవసాయంతో సుస్థిర గ్రామీణ వ్యవస్థ రూపుదిద్దుకొని.. దేశంలో గ్రామీణ స్వయం పోషక ఆర్థిక వ్యవస్థ రూపంలో స్వయం పోషక కుల వ్యవస్థ ప్రాణం పోసుకొంది. రాజ్యాలు ఏర్పడే క్రమంలో రాజరికాలు, రాజాస్థానాల్లో పాట, కళారూపాలు, సంగీతం చేరాయి. దాంతో అంతదాకా ఉన్న గణతెగల, జానపదుల, మహాజనపదాల, రాజన్యుల సాహిత్యం, కళలు, పాట కళారూపాలు రాజాస్థానాల అవసరాలకనువుగా మార్పుచెందాయి. అలా... అలా... అలలు, అలలుగా పాట నుంచి పద్యం, సంగీతం, ఇతర కళలు స్వతంత్ర రూపాలతో ప్రత్యేకంగా ఎదుగుతూ వచ్చాయి.

**గణతెగల సమాజం నుంచి స్థిర వ్యవసాయంతో స్థిర గ్రామీణ వ్యవస్థ రూపుదిద్దుకొని దేశంలో గ్రామీణ స్వయంపోషక ఆర్థిక వ్యవస్థ పేరిట స్వయం పోషక కుల వ్యవస్థ ప్రాణం పోసుకొంది. రాజ్యాలు ఏర్పడే క్రమంలో రాజరికాలు, రాజాస్థానాల్లో పాట, కళారూపాలు, సంగీతం చేరాయి.**

■**పాట పుట్టుక**
**(పాటల అలంకార శాస్త్రం)**
బి.ఎస్. రాములు రచన నుంచి

ఈ సంచికపై మీ అభిప్రాయాలను మాకు తెలియజేయండి.


**పోస్టు ద్వారా**
**బతుకమ్మ, నమస్తే తెలంగాణ, 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.**

ఈ-మెయిల్ : sunmag@ntnews.com